కాకినాడ జిల్లా యువత భవిష్యత్తు కోసమే

స్కిల్, స్టార్టప్, భారత్ హబ్

- ప్రతీ ఏటా 1,000 మందికి నైపుణ్య శిక్షణ, ఉపాధి
- ఏటేటా 100 మంది ఎంటర్ ప్రెన్యూర్ల తయారీ లక్ష్యం
- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



శంఖవరం, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): కాకినాడ జిల్లా యువతకు స్థానికంగానే నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉన్నత లక్ష్యంతో స్కిల్, స్టార్టప్, భారత్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. కాకినాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో రాజ్యసభ ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.5.30 కోట్లతో చేపట్టిన తొలి దశ స్కిల్ సెంటర్ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, శాసన మండలి సభ్యులు పేరాబత్తుల రాజ శేఖరం, కర్రి పద్మశ్రీ, కాకినాడ అర్బన్, రూరల్, పెద్దా పురం, ప్రత్తిపాడు శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు,పంతం నానాజీ, నిమ్మకాయల చిన్న రాజప్ప, వరుపుల సత్యప్రభ, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి లతోకలసి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభలో ఎంపీ మాట్లాడుతూ... మూడేళ్ల క్రితం 'కాకినాడ జిల్లా కోసం' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఇంటింటికీ, ప్రతి విద్యార్థికి కృశ్చనేర్ ఇచ్చి సర్వే నిర్వహించామని వివరించారు. ఆ సర్వేలో 80 శాతం మంది ప్రధానంగా ఉద్యోగాలు, ఉపాధి సమస్యలపైనే దృష్టి సారించాలని కోరడంతో, దానిపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించు కున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాజ్యసభ సభ్యుడిగా తాను ఎన్నికైన తర్వాత, ఈ ఆలోచనకు శ్రీకారం చుట్టినట్లు, గత రెండేళ్లుగా స్థానిక శాసన సభ్యులు ఎవరూ తమకు రోడ్లు, డ్రెయిన్లు లేదా నిధులు కావాలని అడగకుండా, కాకినాడ యువతకు ఉద్యోగాలు ఇచ్చేలా ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టాలని తనను ప్రోత్సహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక యువతకు భవిష్యత్తు పునాదులు వేయడమే తమ ప్రధాన ఆలోచన అని స్పష్టం చేశారు. ఈ హబ్ ద్వారా కేవలం శిక్షణ (స్కిల్) మాత్రమే కాకుండా, ముఖ్యమంత్రి గారి విజన్ 'వన్ హోమ్ – వన్ ఎంటర్ ప్రెన్యూర్' (ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త) అనుగుణంగా ప్రతీ ఇంటి నుండి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ వచ్చేలా ఇన్క్యుబేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ సేవలు అందిస్తామన్నారు. ఇది దేశంలోనే కాకుండా రాష్ట్రంలోనే ఒక వినూత్నమైన హైబ్రిడ్ మోడల్ సెంటర్ అని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మోడల్‌ను కూడా ఇందులో సమ్మిళితం చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టును రూ. 15 నుండి 20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, మొదటి దశలో స్కిల్ సెంటర్, రెండో దశలో తుని, కోనసీమ వంటి దూర ప్రాంతాల విద్యార్థులు ఇక్కడే ఉండి శిక్షణ పొందేందుకు వసతి సౌకర్యాలు కల్పిస్తా మన్నారు. ఇప్పటికే కాకినాడ చుట్టు పక్కల ఉన్న దివీస్ ఫార్మా, అరబిందో ఫార్మా, ఎ.ఎం.గ్రీన్, కోరమండల్ ఫెర్టిలైజర్స్ వంటి ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల్లోనే యువతకు శిక్షణనిచ్చి నేరుగా ఉపాధి కల్పించేలా ఒప్పందాలు చేసుకుంటున్నామని తెలిపారు. అంతే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , సైబర్ సెక్యూరిటీ, వెబ్ డెవలప్‌మెంట్, డ్రోన్, అగ్రిటెక్, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా స్థానిక కళాశాలల సహాయంతో ఇప్పటికే శిక్షణ ప్రారంభించామని, ఐదు నెలల క్రితం బెంగళూరు నుండి వచ్చిన శిక్షకుల ద్వారా 35 మందికి జావాలీ శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కూడా కల్పించామని వెల్లడించారు. గవర్నమెంట్ ఐటిఐ ప్రాంగణంలో ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో ఈ హబ్‌ను నిర్మిస్తున్నామని, అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆలోచనల మేరకు ఐటిఐల పునరుద్ధరణలో భాగంగా ఇక్కడ న్యాక్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కాకినాడ జిల్లా నుండి ఏటా 20,000 మంది వివిధ కోర్సుల విద్యార్థులు బయటకు వస్తున్నారని, ప్రస్తుతానికి ఏటా 1,000 మందికి నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పించడంతో పాటు 100 మందిని ఎంటర్‌ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ సెంటర్‌లో డిజిటల్ లైబ్రరీ, మెంటార్స్ సేవలు, ప్రభుత్వ స్కీమ్‌లు పొందేలా ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇది ప్రభుత్వం లేదా ఎంపీ, ఎంఎల్‌ఏల సొంత కార్యక్రమం కాదని, కాకినాడ ప్రజలు అందరిదని పేర్కొంటూ, స్థానిక వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు భాగస్వాములై సలహాలు, సహకారం అందించాలని ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు సహనార్ సతీష్ బాబుని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు.



సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

ఏలూరు, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు యు.పి.ఎస్.సి. నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రాథమిక, తుది పరీక్షల కొరకు బి.సి. స్టడీ సర్కిల్, గొల్లపూడి, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లాలో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ జెడి వై. విశ్వమోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఏలూరు జిల్లాకు చెందిన అర్హత గల వెనుకబడిన తరగతులు (బి.సి), షెడ్యూల్ కులాలు (ఎస్.సి.) మరియు షెడ్యూల్ తెగలకు (ఎస్.టి) చెందిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రము, ఆధాయ ధృవీకరణ పత్రము, ఆధార్ జిరాక్స్‌లు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ది. 20.10.2026 లోపు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికార కార్యాలయము, కలక్టరేట్ కాంపౌండ్, ఏలూరులో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు 27న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని, అందులో ఎంపికైన 100 (బి.సి. 66%, ఎస్.సి 20%, ఎస్.టి. 14%) మందికి రిజర్వేషన్ ప్రాతిపదికన బి.సి. స్టడీ సర్కిల్, గొల్లపూడి, విజయవాడ,ఎన్.టి.ఆర్. జిల్లాలో ఉచిత శిక్షణ, బస, భోజన వసతి ఉంటుందన్నారు. వివరములకు ఫోన్: 8686180018, 9030211920 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

kotak Kotak Mahindra Bank

బహిరంగ ప్రకటన

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సత్యనారాయణ కూనపరెడ్డి, మహాలక్ష్మి కూనపరెడ్డి మరియు లక్ష్మి నారాయణ కూనపరెడ్డి ఈ క్రింది తెల్పిన స్థిరాస్తి అనగా ఆంధ్రప్రదేశ్ - 534260, పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు, పాలకొల్లు మునిసిపల్, పాలకొల్లు సబ్ రిజిస్ట్రీ అధికార పరిధి క్రింద బంగారువారి చెరువు గట్టు, టి.ఎస్.నెం. 833/4 లోని డి.నెం. 21-4-20 తో గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: విక్రయదారులకు చెందిన ఇంటి వాటా మరియు సైట్ 47.6 అ.లు; దక్షిణం : మునిసిపల్ రోడ్డు 24.0 అ.ల విస్తీర్ణం, పడమర: నెల్లి వెంకటేశ్వరరావుకు చెందిన ప్రహరీ గోడ విస్తీర్ణం 47.0 అ.లు మరియు ఉత్తరం: విక్రయదారులకు చెందిన సైట్ విస్తీర్ణం 24.6 అ.లు. పైన తెల్పిన సరిహద్దులతో 127.20 చ.గ.లు లేదా 107.20 చ.మీ.ల విస్తీర్ణంలో విద్యుత్ సర్వీస్ కనెక్షన్, బోరు, మోటార్ మరియు ఇతర అన్ని అనుబంధ హక్కులు మొ॥గు వాటితో కలిగి ఉన్న స్థిరాస్తులు దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్‌ఎఫ్‌ఎల్) ద్వారా రుణం పొందగా అనంతరం పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్‌ఎఫ్‌ఎల్) ద్వారా సేకరించగా యజమాని శ్రీ సత్యనారాయణ కూనపరెడ్డి (మరణించినారు). అనంతరం అసలైన రుణదాత తేది 27-12-2024 నాటి అసైన్‌మెంట్ డీడ్ ప్రకారం సదరు ఆస్తికి సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్‌తో పాటు కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్‌కు సదరు రుణఖాతాను అసైన్ చేయగా దానిని పూర్తిగా సెటిల్ చేసినారు. సదరు రుణగ్రహీత అయిన శ్రీ సత్యనారాయణ కూనపరెడ్డి అతని భార్య అయిన శ్రీమతి కూనపరెడ్డి మహాలక్ష్మి, శ్రీమతి నీలి విజయలక్ష్మి (కుమార్తె), శ్రీమతి సలాది కనకదుర్గ (కుమార్తె) మరియు శ్రీ కూనపరెడ్డి లక్ష్మి నారాయణ (కుమారుడు) మరియు అతని చట్టబద్ధ వారసుల సమక్షమున మరణించినందున బ్యాంక్ వారు సదరు రుణఖాతా సెటిల్‌మెంట్ దృష్ట్యా సదరు చట్టబద్ధ వారసులకు తనఖా ఆస్తి యొక్క టైటిల్ డాక్యుమెంట్‌నకు విడుదల చేయుటకు సిద్ధంగా ఉన్నారు. కావున ఒకవేళ ఎవరికైనా పైన తెల్పిన ఆస్తిపై యాజమాన్య ఆసక్తి లేదా ఏవేని క్లెయింలున్నచో వారు శ్రీ ప్రేమ్ కుమార్ శర్మ, బ్యాంక్ అధికారి (మొబైల్ నెం.: +919999671742), కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్, 7వ అంతస్తు, ప్లాట్ నెం.7, సెక్టార్-125, నోయిడా, ఉత్తర్‌ప్రదేశ్ - 201313 వారికి ఈ బహిరంగ ప్రకటన ప్రచురణ తేదీ నుండి మూడు రోజులు లోగా సరియైన ధృవీకరణలతో సంప్రదించవచ్చును. విఫలమైనచో బ్యాంక్ వారు తనఖాదారు యొక్క చట్టబద్ధ వారసులకు తనఖా ఆస్తి యొక్క టైటిల్ డాక్యుమెంట్స్‌ను విడుదల చేయుదురు.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 06-10-2026

కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్
అధీకృత ప్రతినిధి

మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయాలి

ఏలూరు, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్యోగస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ అండ్ హెల్త్ జేఏసీ నాయకులు మృత్యుంజయరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు 14,500 మంది ఉన్నారని, ప్రస్తుతం వీరికి ఇస్తున్న జీతాలు చాలక కుటుంబాలు ఆర్థికపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ఆర్థిక భరోసా కూడా లేకపోవడం వల్ల ఎవరైనా వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేయకపోతే ఈనెల ఏడవ తేదీ నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి



ఏలూరు, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): రాష్ట్రంలో న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరుతూ గత కొన్ని రోజులుగా ఏలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. న్యాయవాదులపై పోలీసుల దౌర్జన్యం నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోనే.సీతారామారావు మాట్లాడుతూ ఇటీవల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న న్యాయవాదులపై జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న దాడులను ఖండించారు. దీనిపై త్వరలోనే న్యాయశాఖ మంత్రికి వినతిపత్రాన్ని సమర్పిస్తామని తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం తప్పనిసరిగా ఏర్పాటు చేసే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నిమ్మల.జ్యోతి కుమార్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని, వీటన్నిటిని అరికట్టే విధంగా న్యాయవాదుల యాక్ట్ అమలు చేసేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో అధిక సంఖ్యలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. దీక్షలో అడ్వకేట్లు ఏలూరు వెంకటేశ్వరరావు, ఎం.కృష్ణారావు, పి.ఎ.విజయానంద్, కె.కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల సమస్యలు పరిష్కరించాలి



గొల్లప్రోలు, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): పిఠాపురం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2,3,4 వార్డుల సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో పిఠాపురం పాడ పిజిఆర్ఎస్ లో ఏపీడి వసంత మాధవ్ కి వార్డ్ కమిటీ సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ కరణం విశ్వనాథం మాట్లాడుతూ, పిఠాపురం 2,3,4 వార్డుల పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా ఉందని .తమ వార్డులో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ , లక్ష్మీ గణపతి ఆలయం పక్క రోడ్, వన్ వే ట్రాఫిక్ రోడ్, హార్వెస్ట్ బ్యాక్ సైడ్, ఎస్పీ భారతి స్కూల్ బ్యాక్ సైడ్ రోడ్స్ అన్ని చిన్నపాటి వర్షానికి ముంపు గురవుతున్నాయని . కేవలం ఇంజనీరింగ్ సిబ్బంది చేసిన తప్పులకు తమ వార్డులో ఉన్న పొలాల మధ్యలో నుంచి వేసిన రోడ్డు కల్వట్ లేకుండా వేయడం వల్ల నిరంతరం ముంపు గురవుతుందని తెలియజేశారు. కల్వర్టు నిర్మాణం వెంటనే చేపట్టాలని అన్నారు. వాడకం నీరు వెళ్లడానికి ప్రధాన కాలువ లేకపోవడంతో భాష్యం స్కూల్ దగ్గర నుండి వజ్ర కాలువ వరకు కాలవ నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. దత్త నగర్ లో ఉన్న లక్ష్మీ గణపతి ఆలయం పక్కన రోడ్డు వెంటనే నిర్మించాలన్నారు . ఈ కార్యక్రమంలో 2,3,4 వార్డుల సమస్యల పరిష్కార పోరాట కమిటీ సభ్యులు కరణం శ్రీనివాస్, గౌతు రామారావు, మేడపాటి రామిరెడ్డి, జొన్నాడ జయ్ పృధ్వీరాజ్, ప్రభాకర్ రావు, వనపర్తి సూర్యానారాయణ, నక్క సూర్యనారాయణ పాల్గొన్నారు.

సేవా జ్యోతి యాత్ర ప్రచార రథం ప్రారంభం

తూర్పుగోదావరి, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక రథాన్ని తూర్పుగోదావరి జిల్లాలో రూపొందించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. రథంపై ఏర్పాటు చేసిన ఎల్ఈడీ డిజిటల్ తెరలపై కేంద్ర ప్రభుత్వ పథకాల సమాచారం, లబ్ధి వివరాలు, గ్రామీణాభివృద్ధి దృశ్యాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ప్రదర్శించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, వికసిత్ భారత్ లక్ష్యాలను గ్రామీణ ప్రాంత ముంగిటకు చేర్చడమే సేవా జ్యోతి యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. సమాజంలో చివరి వ్యక్తికి సైతం సంక్షేమ పథకాలు అందాలనే ఉన్నతాశయంతో దీన్ని చేపట్టామన్నారు. ఎంపీ పురందేశ్వరి సౌజన్యంతో నియోజకవర్గానికి ఒక ప్రచార రథాన్ని కేటాయించారు. నాలుగు రోజుల పాటు ప్రతి గ్రామంలోనూ ప్రచార రథం పర్యటిస్తుందన్నారు.

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

దివ్యాంగుల చెంతకు వెళ్ళి అర్జీలను స్వీకరించి, వారికి భరోసానిచ్చిన కలెక్టరు కె.వెట్రిసెల్వి




ఏలూరు, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ (మీ కోసం) కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్లు, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, అర్జీదారులు సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలుపై ప్రత్యేక దృష్టిని సారించి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకుండా పరిష్కార మార్గం చూపించాల్సిన బాధ్యత ఆయా శాఖలు అధికారులుపై ఉందని స్పష్టం చేశారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఎట్టి పరిస్థితుల్లో రీఓపెన్ కాకూడదని తెలిపారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి మీ శాఖ పరిధిలోనిది కానట్లయితే నిర్ణీత గడుపు ముగిసే వరకు వేచి ఉండకుండా, సంబంధిత శాఖకు వెంటనే పంపాలని ఆదేశించారు. కాలయాపన, నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఈ రోజు స్వీకరించిన అర్జీలలో కొన్ని.

కామవరపుకోట మండలం సాగిపాడు గ్రామానికి చెందిన గోగు చినమంగమ్మ 170/1 సర్వే నెంబరులో కల 80 సెంట్లు భూమిని హద్దులు నిర్ణయించి అప్పగించాలని కోరారు. పెదవేగి మండలం చక్రాయగూడెం గ్రామానికి చెందిన గారపాటి కనకదుర్గ సునీత మాభూమి సర్వేచేసి పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని అర్జీని సమర్పించారు, ముదినేపల్లి మండలం పెయ్యేరు గ్రామనివాసి కొట్టి బేబీషాలిని నా తండ్రి రెవిన్యూ డిపార్ట్మెంటులో చనిపోయారు. కారుణ్య నియామకం కింద నా సోదరుడు ఉద్యోగం పొందారు కాని నన్ను, కన్న తల్లిని కూడా చూచుటలేదని, తల్లి చనిపోయినను పట్టించుకోలేదని న్యాయం చెయ్యాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం కేతవరం గ్రామానికి చెందిన వామశెట్టి.మణెమ్మ తమది నిరుపేద కుటుంబం అద్దె ఇంట్లో ఉంటున్నాము, పక్కా గృహ నిర్మాణం మంజూరు చెయ్యాలని కోరారు. చింతలపూడి మండలం రేచర్ల గ్రామ నివాసి నంద్రు.మధుసూదనరావు ఇంటి నిర్మాణం పూర్తిచేసి నాలుగు ఏళ్ళు అయిందని, ఇంతవరకు బిల్లులు జమకాలేదని, బిల్లులు జమ అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, తహాశీల్దార్లు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



బాపట్ల, అక్టోబర్ 5 (తెలుగుప్రభ): సైబర్ నేరాలు జరుగుతున్న తీరుపట్ల ప్రజలు అవగాహన కలిగి, అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రజలకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. భూవివాదాలు, అత్తారింటి వేధింపులు, సైబర్ నేరాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు తమ వ్రాతపూర్వక వినతులను జిల్లా ఎస్పీ కి అందజేశారు. చట్టపరిధిలో విచారించి సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరుపై జిల్లా పోలీస్ యంత్రాంగం పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్లు రద్దీ ప్రదేశాలలో, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి అనే అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలియని లింకులను, అనుమానిత ఏపీకె ఫైళ్లను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. అత్యాశకు పోయి తెలియని యాప్‌లలో పెట్టుబడులు పెట్టి నష్టపోవద్దన్నారు. ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, బాపట్ల డీఎస్పీ సిహెచ్. చంద్రమౌళి, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

kotak Kotak Mahindra Bank

కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ ఆస్తుల అమ్మకమునకు ఆన్‌లైన్ ఇ-వేలం

రిజిస్టర్డ్ కార్యాలయం: 27బికెసి, సి-27, జి బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి, మహారాష్ట్ర, పిన్‌కోడ్: 400051. బ్రాంచ్ కార్యాలయం: కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్, 185, 2వ అంతస్తు, మౌంట్ రోడ్డు, అన్నా సాలై, చెన్నై-600 006 (ల్యాండ్ మార్క్ ఎంజి కార్ షో రూం మరియు థౌజెండ్ లైట్స్ మెట్రో రైల్వే స్టేషన్ ప్రక్కన)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9 (1) నిబంధనలతో చదువబడుతూ రూల్ 8(5) క్రింది స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకముందు "పిసిహెచ్‌ఎఫ్‌ఎల్"గా రిఫర్ చేయబడును) (పూర్వపు దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) ద్వారా కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ పేరున అనంతర రుణ అసైన్‌మెంట్. దీనికి సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా / కుదువ పెట్టిన ఈ క్రింది తెల్పిన ఆస్తిని (ఇకముందు సెక్యూర్డ్ ఆస్తిగా పిలువబడును) పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారి తేది 28.03.2023న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. కావున ఈ నోటీసు ద్వారా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఈ క్రింది తెలిపిన వివరముల ప్రకారం రుణ ఖాతా నెం. 06600002029 క్రింద శ్రీ సత్యనారాయణ ఎస్‌వి గోపిశెట్టి మరియు శ్రీమతి సత్యవతి గోపిశెట్టి గల రుణములకు సంబంధించి బకాయి మొత్తం తేది 30.09.2026 నాటికి రూ. 49,01,959/- (నలభై తొమ్మిది లక్షల ఒక వెయ్యి తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) ప్లస్ రుణం తీరే వరకు వర్తించు తదుపరి వడ్డీతో పాటు వసూలు చేసుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని 2002లోని నిబంధనల క్రింద ఈ క్రింది తెల్పిన సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలాగే" ప్రాతిపదికన బ్యాంక్ వారు ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించినారు.

వివరములు	వివరములు
వేలం తేది	22.10.2026
వేలం సమయం	మ. 12.00 గం.ల నుండి మ. 1.00 గం. మధ్య ప్రతి 5 నిమిషాలకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో
రిజర్వు ధర	రూ. 18,00,000/- (పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి): రూ. 1,80,000/- (ఒక లక్షా ఎనభై వేల రూపాయలు మాత్రమే)	
కెవైసితో పాటు ఇఎండి దాఖలు కొరకు ఆఖరు తేది: 21.10.2026న సా. 6.00 గం.ల వరకు (ఐఎస్‌టి)	

సెక్యూర్డ్ ఆస్తి వివరం: పశ్చిమ గోదావరి జిల్లా, జిరాయితీ పల్లం ఇంటి సమీపాన తణుకు మండలం, తణుకు సాబుది, వేల్పూరు గ్రామ పంచాయతీ ఏరియా, వేల్పూరు గ్రామం & తాలూకా వద్ద ఆమోదిత లేఔట్ ప్లాన్ నెం. 164/2016 ప్రకారం "కామధేను నగర్-4" లోని ప్లాట్ నెం.7లో డోర్ నెం. 10-2176తో గల ఆవరణంలోని భూమి మరియు ఆర్‌సిసి భవనం యావదాస్తి. సబ్ రిజిస్ట్రార్ జిల్లా భీమవరం, రిజిస్ట్రేషన్ జిల్లా పశ్చిమ గోదావరి వద్ద 145 చ.గ.లు లేదా 121.23 చ.మీ.ల విస్తీర్ణం గల 909 భూమిలో పి.ఆర్.నెం. 164/2016 క్రింద తేది 15.03.2016న ఆమోదిత లేఔట్ ప్రకారం ఆర్.ఎస్.నెం. 105/6 లో Y.O-25 tlu భూమి, ఆర్.ఎస్.నెం. 105/5బి లో Y.O-54 tlu భూమి, Y.O-17 tlu భూమి మరియు ఆర్.ఎస్.నెం. 105/7బి లో Y.O-65 tlu భూములతో కలిగి ఉండి మొత్తం 145 చ.మీ.లు లేదా 121.23 చ.మీ.ల విస్తీర్ణం గల భూమిలో నిర్మాణముతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎ33- మీటర్ల వెడల్పు లేఔట్ రోడ్డు ఎ29- మీటర్లు, పడమర: ప్లాట్ నెం. 39, భూమి ఎ29, ఉత్తరం: ప్లాట్ నెం.6, భూమి ఎ45, దక్షిణం: ప్లాట్ నెం. 8, భూమి ఎ 45.

తెలిసినంతవరకు రుణములు	ఏమీ లేవు

ఈ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 నిబంధనలు గమనించవలసినదిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఒకవేళ ఏవేని కారణములతో వేలం పెద్దూలు విఫలమైనచో సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకంతో సెక్యూర్డ్ ఇంటరెస్ట్‌తో అమలు చేయుదురని గమనించగలరు. అమ్మకం క్రింది ఆస్తులకు సంబంధించి ఏవేని స్పష్టతలు / అవసరములున్నచో బిడ్డర్ శ్రీ రాజేందర్ దహియా (మొబైల్ నెం. +918448264515) & శ్రీ విశాల్ అదిశేషన్ (మొబైల్ నెం +919941016600) కు సంప్రదించవచ్చును. అంతేకాక బిడ్డర్ ఏవేని స్పష్టతల కొరకు బ్యాంక్ యొక్క ఐవిఆర్ నెం. (+91-9152219751) కూడా సంప్రదించవచ్చును. అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు https://bankeauctions.com/kotak, www.kotak.com వెబ్‌సైట్ మరియు లేదా https://bankeauctions.com/ లేదా లింక్‌ను రిఫర్ చేయండి.

అధీకృత అధికారి
తేది: 06-10-2026, ప్రదేశం: పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్
కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

Altum Credo Home Finance

ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: అంతస్తు నెం 7, కల్పతరు ఇన్ఫినియా, ప్లాట్ నెం 22, సబ్ ప్లాట్ నెం 3, సిటిఎస్ నెం. 15/1, భముర్దా గ్రామం, వాక్డేవాడి, శివాజీ నగర్, పూణె సిటీ, మహారాష్ట్ర 411005

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇకముందు ACHFLగా పిలువబడును, తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తి(లు)ను సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ACHFL, అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల నుండి ACHFLకు దిగువ తెలిపిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ మరియు చార్జీలతో వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో" అది అలాగే ప్రాతిపదికన 10/11/2026 (మంగళవారం) ఉ. 11.30 గం॥ల మధ్య సా. 04.30 గం॥ల మధ్య అమ్మబడును.

క్ర సం	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు/రుణ ఖాతా నెం.	స్వాధీనత రకం	13(2) నోటీస్ మొత్తం & తేది	వసూలు చేయవలసిన బకాయిల మొత్తం (సెక్యూర్డ్ రుణం)	రిజర్వు ధర / బయానా సొమ్ము ధరావత్తు / బిడ్ పెంపు మొత్తం	తేది(లు) & టైంస్(లు) వేలం సమయం
1	మోషే బాబు కందపల్లి (రుణగ్రహీత) లత లత కందిపల్లి (సహ-రుణగ్రహీత 1) నాగమణి కందపల్లి (సహ-రుణగ్రహీత 2) రుణ ఖాతా: 1452040100024	భౌతికంగా	రూ. 6,72,185/- 8-మే-2026	రూ. 761740/- ఎస్‌పిఎ తేది: 01-05-2026	రూ. 11,30,112/- రూ. 1,13,011/- రూ. 10000/-	10-11-2026న ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, అన్నదేవరపేట పంచాయతీ, అన్నదేవరపేట గ్రామం, బంగారమ్మ గుడి వీధిలో ఆర్.ఎస్.నెం. 502/3 లో డి.నెం.3-60 వద్ద 56 చ.గ.లు తత్సమాన 46-48 చ.మీ.ల విస్తీర్ణంలో 300 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన ఆర్‌సిసి భవనం (గ్రౌండ్ ఫ్లోర్). సరిహద్దులు: తూర్పు: గొర్రెల సూర్యారావు సైట్, పడమర: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: అప్పలనాయుడు సైట్.					
2	భీమపల్లి రాంబాబు (రుణగ్రహీత) భీంపల్లి శ్రీదేవి (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S168203000002	భౌతికంగా	రూ. 3,31,480/- 08-05-2026	రూ. 380115/- ఎస్‌పిఎ తేది: 01-05-2026	రూ. 885033/- రూ. 88503/- రూ. 10000/-	10-11-2026న ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, గుర్ల మండలం, సొలిపి సోమరాజుపేట గ్రామ పంచాయతీలో ఎస్.నెం. 66లో 58.33 చ.గ.ల విస్తీర్ణం గల సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: గిడగల గురుపులు ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, ఉత్తరం: సిసి రోడ్డు.					
3	మేడే హేమలత (రుణగ్రహీత) మేడే వినోద్ (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S145202000066	లాంఛన ప్రాయంగా	రూ. 818627/- 7-ఏప్రిల్-2026	రూ. 934705/- ఎస్‌పిఎ తేది: 31-03-2026	రూ. 1478226/- రూ. 147823/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-533293, తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్, తొర్రేడు గ్రామంలోని ఆర్.ఎస్.నెం. 293లో డోర్ నెం. 5-30 గల ఆవరణంలో మొత్తం 73.33 చ.గ.లు తత్సమాన 61.31 చ.మీ.ల విస్తీర్ణంలో 657 (సుమారు) చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 22.0 అ.ల ఉమ్మడి దారి, పడమర: 22.0 అ.లతో వెలిసె పురుషోత్తం సైట్, దక్షిణం: 30.0 అ.లతో అప్పర్ల అంజేటు ఇల్లు, ఉత్తరం: 30.0 అ.లతో మేడే సత్తిపండు సైట్.					
4	జయంపు సీతమ్మ (రుణగ్రహీత) జయంపు మధు (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S160202000137	లాంఛన ప్రాయంగా	రూ. 628633/- 7-ఏప్రిల్-2026	రూ. 719505/- ఎస్‌పిఎ తేది: 10-03-2026	రూ. 987444/- రూ. 98744/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో వవ్వేరు గ్రామం గిరిజన కాలనీ వద్ద సర్వే నెం(లు) 778/బి లో ఇంటి నెం. 10-1-70తో 160 చ.గ.ల విస్తీర్ణం గల సైట్ విస్తీర్ణం గల యావదాస్తి. సరిహద్దులు: (ఆర్‌సిసి 504 చ.అ.లు): తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: రాగి చెంచయ్య ఖాళీ సైట్, దక్షిణం: ఇసనాక ఇజ్రాయిల్ ఇల్లు, ఉత్తరం: మనికాల వెంకమ్మ ఇల్లు.					
5	బొమ్మి సుచిత్ర (రుణగ్రహీత) బొమ్మి నవీన్ (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S160202000155	లాంఛన ప్రాయంగా	రూ. 829459/- 7-ఏప్రిల్-2026	రూ. 954880/- ఎస్‌పిఎ తేది: 10-03-2026	రూ. 1247544/- రూ. 124754/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: బుచ్చిరెడ్డిపాలెం ఉప రిజిస్ట్రేషన్ పరిధిలో పెదపుత్తేడు గ్రామంలో సర్వే నెం.(లు) 282-2బి లో ఇంటి నెం/ అసెస్‌మెంట్ నెం. 1057లో 120 చ.గ.ల విస్తీర్ణంలో గల యావదాస్తి. సరిహద్దులు: జిఆర్‌ఎఫ్-ఆర్‌సిసి-576 చ.అ.లు. తూర్పు: వడ్లమూడి చిన్న సుబ్బయ్య ఇంటి సైట్, పడమర: బొమ్మి మణి ఇల్లు, దక్షిణం: మల్లపాటి రత్నమ్మ ఇంటి సైట్, ఉత్తరం: రోడ్డు.					
6	గుదారి మహిత (రుణగ్రహీత) గుదారి బుజ్జమ్మ (సహ-రుణగ్రహీత 1) గుదారి మహేంద్ర (సహ-రుణగ్రహీత 2) రుణ ఖాతా: S160202000221	లాంఛన ప్రాయంగా	రూ. 641698/- 7-ఏప్రిల్-2026	రూ. 734249/- ఎస్‌పిఎ తేది: 31-03-2026	రూ. 1230768/- రూ. 123077/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: బుచ్చిరెడ్డిపాలెం ఉప రిజిస్ట్రేషన్ జిల్లాలో ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, దగదర్తి తాలూకాలో పెదపుత్తేడు గ్రామంలో సర్వే నెం.(లు) 282-2బి లో ఇంటి నెం/ అసెస్‌మెంట్ నెం. 278లో 160 చ.గ.లు మరియు 380 చ.అ.ల ఆర్‌సిసి గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత సైట్, పడమర: గుదారి తిరిపాలు ఇల్లు, దక్షిణం: కుందుర్తి కేశవులు ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు.					
7	కామినేని గోపీ కృష్ణ (రుణగ్రహీత) కామినేని లక్ష్మణ్ కుమార్ (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S153203000027	లాంఛన ప్రాయంగా	రూ. 728977/- 7-ఏప్రిల్-2026	రూ. 826446/- ఎస్‌పిఎ తేది: 10-03-2026	రూ. 2705092/- రూ. 270509/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, ధూళిపాళ్ల గ్రామంలోని డి.నెం. 383-1, అసెస్‌మెంట్ నెం. 1864తో డోర్ నెం. 14-134 వద్ద 145-2 చ.గ.లు తత్సమాన 121-38 చ.మీ.ల విస్తీర్ణం గల సైట్‌లో 300 చ.అ.లలో గల ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చిలకమ్మకు చెందిన ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు, దక్షిణం: వెంకటరమణకు చెందిన ఆస్తి, ఉత్తరం: మహేశ్వరరావుకు చెందిన ఆస్తి.					
8	ఉంద్రాసపు సుశీల (రుణగ్రహీత) ఉంద్రాసపు బుజ్జిబాబు (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S168202000301	లాంఛన ప్రాయంగా	రూ. 808628/- 17-ఏప్రిల్-2026	రూ. 932936/- ఎస్‌పిఎ తేది: 10-04-2026	రూ. 1484827/- రూ. 148483/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా అనకాపల్లి పరిధిలో అనకాపల్లి, కశింకోట మండలం, తాళ్ళపాలెం గ్రామం మరియు పంచాయతీ వద్ద గ్రామ కంఠం సర్వే నెం. 117 & ఎల్.పి. నెం. 2230తో డోర్ నెం. 2-27, అసెస్‌మెంట్ నెం. 10858తో గల ఆవరణంలో మొత్తం 72 చ.గ.ల విస్తీర్ణంలో 362 చ.అ.లతో గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ఆర్‌సిసి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ సిసి రోడ్డు, పడమర: ఇతరుల సైట్, దక్షిణం: ఇతరుల ఫౌండేషన్ సైట్, ఉత్తరం: కె. నానాజీ ఇల్లు.					
9	పాతంశెట్టి వెంకటేశ్వరరావు (రుణగ్రహీత) పాతంశెట్టి పోసిలక్ష్మి (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S145204000031	లాంఛన ప్రాయంగా	రూ. 1016193/- 8-మే-2026	రూ. 1123663/- ఎస్‌పిఎ తేది: 01-05-2026	రూ. 1988550/- రూ. 198855/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: ఉప రిజిస్ట్రేషన్ జిల్లా కోరుకొండ పరిధిలో నరేంద్రపురం గ్రామం వద్ద సర్వే నెం.(లు) 435లో 174 చ.గ.ల విస్తీర్ణంలో గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు 54 అ.లు తాడి గుర్రయ్య ఆస్తి, పడమర: 54 అ.లు రోడ్డు, దక్షిణం: 29 అ.లు చీకట్ల శ్రీను ఆస్తి, ఉత్తరం: 29 అ.ల రోడ్డు.					
10	ఆంధ్ర సింహాచలం (రుణగ్రహీత) ఆంధ్ర లావణ్య పద్మ (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S168205000025	లాంఛన ప్రాయంగా	రూ. 2042468/- 14-మే-2026	రూ. 2282505/- ఎస్‌పిఎ తేది: 01-05-2026	రూ. 4679184/- రూ. 467918/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: యలమంచిలి ఎస్ఆర్ఓ పరిధిలో అనకాపల్లి జిల్లా, యలమంచిలి మండలం, యలమంచిలి మునిసిపాలిటీ, యలమంచిలి గ్రామంలో ఎస్.నెం. 388-2లో దాఖలా కవర్ చేయబడి నాగేంద్ర కాలనీ వద్ద బ్లాక్ నెం. 25, డోర్ నెం. 17-158 గల ఆవరణంలో మొత్తం 225.75 చ.గ.లు లేదా 188.756 చ.మీ.ల విస్తీర్ణం గల సైట్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 897 చ.అ.ల విస్తీర్ణంలో గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఉంద వెంకటేష్ ఇల్లు, పడమర: రోడ్డు, దక్షిణం: మేక భగవాన్ శాస్త్రి ఇల్లు, ఉత్తరం: పిల్ల నాగమణి ఇల్లు.					
11	మద్దాల మోహన్‌రావు (రుణగ్రహీత) మద్దాల ఆశ (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S145202000058	లాంఛన ప్రాయంగా	రూ. 486653/- 21-మే-2026	రూ. 534008/- ఎస్‌పిఎ తేది: 11-05-2026	రూ. 1403698/- రూ. 140370/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: ఉప రిజిస్ట్రేషన్ కార్యాలయం కోరుకొండ అధికార పరిధిలో ఆంధ్రప్రదేశ్- 533293, తూర్పు గోదావరి, రాజమండ్రి రూరల్, తొర్రేడు గ్రామంలో ఆర్.ఎస్.నెం. 293లో డోర్ నెం. 120-4-50 తో గల ఆవరణంలో మొత్తం 112 చ.గ.ల విస్తీర్ణంలో 1008 చ.అ.ల (సుమారు) ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 42.0 అ.లు పైడిమల్ల ప్రసాద్ ఇల్లు, పడమర: 42.0 అ.లు రాయవరపు శేషయ్య ఇల్లు, దక్షిణం: 24 అ.లు పంచాయతీ రోడ్డు, ఉత్తరం: 24.0 అ.ల ఇతరుల సైట్.					
12	మోహన్‌రావు మద్దాల (రుణగ్రహీత) ఆశ మద్దాల (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S145209000006	లాంఛన ప్రాయంగా	రూ. 225580/- 21-మే-2026	రూ. 253643/- ఎస్‌పిఎ తేది: 11-05-2026	రూ. 1403698/- రూ. 140370/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: తూర్పు గోదావరి జిల్లా, పిడింగొయ్య ఎస్ఆర్ఓ పరిధిలో రాజమండ్రి రూరల్ మండలం, తొర్రేడు గ్రామ పంచాయతీ మరియు తొర్రేడు రెవిన్యూ గ్రామ పరిధిలో తాలూకా రెవిన్యూ సర్వే నెం. 293 లో డోర్ నెం. 120-4-50తో గల ఆవరణంలోని కూల్చివేసిన ఇంటి ప్రదేశంలో గల 112 చ.గ.ల ఖాళీ సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 42.0 అ.లు పైడిమల్ల ప్రసాద్ ఇల్లు, పడమర: 42.0 అ.లు రాయవరపు శేషయ్య ఇల్లు, దక్షిణం: 24.0 అ.ల పంచాయతీ రోడ్డు, ఉత్తరం: 24.0 అ.ల ఇతరుల సైట్.					
13	గిడిజాల మంగమ్మ (రుణగ్రహీత) నరసింహులు గిడిజాల (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S168202000180	లాంఛన ప్రాయంగా	రూ. 762076/- 4-జూన్-2026	రూ. 803580/- ఎస్‌పిఎ తేది: 29-05-2026	రూ. 1828062/- రూ. 182806/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: ఎస్ఆర్ఓ నెల్లిమర్ల వద్ద నమోదు అయిన రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1582/2024, తేది 23-02-2024 ప్రకారం విజయనగరం జిల్లా, గుర్ల మండలం, సోలిపిసోమరాజుపేట గ్రామంలో సర్వే నెం. 64-10 భాగంలో 122.22 చ.గ.లు తత్సమాన 102.18 చ.మీ.ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గిడిజాల నరసింహులు ఇల్లు, పడమర: పెంటపర్తి అప్పారావు ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, ఉత్తరం: రోడ్డు.					
14	దొండ వరహాలు (రుణగ్రహీత) దొండ వరలక్ష్మి (సహ-రుణగ్రహీత 1) రుణ ఖాతా: S168204000018	లాంఛన ప్రాయంగా	రూ. 698002/- 4-జూన్-2026	రూ. 781171/- ఎస్‌పిఎ తేది: 29-05-2026	రూ. 1163484/- రూ. 116348/- రూ. 10000/-	10-11-2026న ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
	సెక్యూర్డ్ ఆస్తి వివరం: నోడవరం ఎస్ఆర్ఓ పరిధిలో అనకాపల్లి జిల్లా, బుచ్చయ్యపేట మండలం, కొండెంపూడి గ్రామంలో సర్వే నెం. 37-2 దాఖలా కవర్ చేయబడి డోర్ నెం. 1-68 గల ఆవరణంలో 112 చ.గ.లు లేదా 94.080 చ.మీ.ల విస్తీర్ణంలో గల సైట్‌తో పాటు (గ్రౌండ్ ఫ్లోర్‌లో504 చ.అ.లతో ఆర్‌సిసి శ్లాబ్ కలిగిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: దొండ నానాజీ ఇల్లు, దక్షిణం: 10 అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: పాలకేంద్రం.					

ఆస్తి తనిఖీ తేది (ఉ.10.00 గం॥ల నుండి సా. 6.00 గం॥ల వరకు): 26.10.2026
ఇఎండి దాఖలు కొరకు ఆఖరి తేది (ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు): 09-11-2026

నియమ నిబంధనలు: పైన తెల్పిన వేలం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలు వెబ్‌సైట్ https://altumcredo.co.in/pdf-viewer.php?file=TERMS%20CONDITIONS%20FOR%20FOR%20AUCTION.pdf వద్ద లభించును మరియు ఈ వేలం ప్రచురణ కూడా ఈ క్రింది భాగంగా పరిగణించబడెను.

తేది: 03.10.2026
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్